ప్రకాశం జిల్లా తేదీ: 13.03.2024

**ఎన్నికల కమీషన్ సూచనలను పాటించి పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ శ్రీ ఏఎస్ దినేష్ కుమార్ ఐఏఎస్ గారు**

**ఇతర శాఖల సమన్వయంతో ఎన్నికలు సజావుగా నిర్వహించేలా పోలీస్ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలి: జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు**

సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు కలిసి జిల్లాలోని అన్నీ నియోజక వర్గాల ఆర్ఓలు, డిఎస్పీలు, ఏఆర్ఓలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరియు ఈడిటిలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణమైనా వచ్చే అవకాశం ఉన్నందున నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల కోసం సర్వం సన్నద్ధంగా ఉండాలన్నారు. అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో టీమ్ వర్క్ గా ఎన్నికల విధులను నిర్వర్తించాల్సిన అవసరం వుందన్నారు.

నియోజకవర్గ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆర్ఓలను ఆదేశించారు. నోటిఫికేషన్ జారీ నుండి పోలింగ్ వరకు చేపట్టాల్సిన రోజు వారి విధులపై చెక్లిస్ట్ తో పాటు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని, అందుకనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్.ఓ లను ఆదేశించారు. ఆర్ఓలు సంబంధిత పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఐటీ అప్లికేషన్ లపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. సీ-విజిల్, ఈఎస్ఎంఎస్ సిస్టం, ఇతర అన్ని రకాల అప్లికేషన్లపై అవగాహన ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అంశానికి సంబంధించి జిల్లా స్థాయి లో ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు. అలాగే నియోజక వర్గ స్థాయిలో కూడా నోడల్ అధికారులను ఏర్పాటుచేయడం జరిగిందనీ వారికి కేటాయించిన ఎన్నికల విధులు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా ఆర్ఓ లు మానిటర్ చేయాలన్నారు. జిల్లా స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎంసిసి, ఈఎస్ఎంఎస్, సీవిజిల్, తదితర వాటి నుంచి ఎలాంటి ఫిర్యాదు వచ్చినా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్)కి సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందని, ఫిర్యాదు అందిన వెంటనే సకాలంలో విచారణ చేసి రిపోర్టులు అందించేలా ఆర్.ఓ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల బలోపేతంపై సమన్వయం అవసరమన్నారు. నోటిఫకేషన్ నుండి పోలింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికారులు, పోలీసు అధికారుల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో, గ్రామ, మండల స్థాయిలో కూడా అధికారుల మధ్య ప్రతి రోజు సమన్వయం ఉండాలన్నారు. జిల్లాలో చెక్ పోస్టులు నడుస్తున్నాయని, అక్కడ సీజర్స్ ముఖ్యమన్నారు. క్రిటికల్, వల్నరబుల్ ప్రాంతాల్లో విలేజ్ అసెస్మెంట్ రిపోర్టు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల సంబంధిత కేసులు, బైండోవర్ కేసులు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులను ఆదేశించారు. ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో బ్యారికేడింగ్ పటిష్టంగా చేపట్టాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా  అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సమావేశంలో అసెంబ్లీ నియోజక వర్గాల అర్.ఓ లు ఆయా నియోజక వర్గాల్లో చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గారికి వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ శ్రీ నాగేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి శ్రీలత,  జడ్పీ సీఈఓ శ్రీ జాలి రెడ్డి, నియోజక వర్గాల అర్.ఓ లు, ఈఆర్ఓ లు, అయా నియోజక వర్గాల డిఎస్పి లు, సి.ఐ లు, వివిధ విభాగాల నోడల్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.







